ప్రజల మాట ప్రగతి బాట

# జూబ్లీహిల్స్ నియోజకవర్గం



కల్యాణ్ నగర్ థీమ్ పార్కులో వనమహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, తదితరులు

## కబ్జాదారుల నుంచి పార్కును కాపాడాం

### జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్

వెంగళరావునగర్, నవంబర్ 19 : కబ్జాదారుల చేతుల్లో చిక్కకుండా కల్యాణ్ నగర్ థీమ్ పార్క్ స్థలాన్ని కాపాడామని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి గోపీనాథ్ అన్నారు. ఆదివారం వెంగళరావునగర్ డివిజన్‌లో కార్తీక మాసం సందర్భంగా కల్యాణ్ నగర్ థీమ్ పార్క్‌లో కాలనీవాసులు ఏర్పాటు చేసుకున్న వనమోహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాగంటి మాట్లాడుతూ.. కల్యాణ్ నగర్ కాలనీ థీమ్ పార్కు అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశానని అన్నారు. ఈ విలువైన స్థలాన్ని కొందరు కబ్జారాయుళ్లు ఆక్రమించుకునేందుకు యత్నించగా అడ్డుకుని జీహెచ్‌ఎంసీకి అప్పగించామని పేర్కొన్నారు. ఇంత సుందరంగా, అద్భుతంగా కాలనీవాసులకు ఉపయోగపడేలా థీమ్ పార్కును నిర్మించడం జరిగిందన్నారు. కాలనీ వాసులు సంఘటితంగా, ఐక్యంగా మెలిగేందుకు కార్తీక వనభోజనాలు ఎంతగానో ఉపకరిస్తాయని అన్నారు. తాము చేసిన అభివృద్ధిని కొనసాగించేందుకు మరోమారు తనకు ఓటు వేసి గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కాలనీ అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే మాగంటి చేసిన కృషి వల్లే పార్కు స్థలం కాలనీకి దక్కిందని అన్నారు. ఈ ఘనత ఎమ్మెల్యే మాగంటికె దక్కుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దేదీప్యరావు, విజయ్, సత్యనారాయణ, రామకృష్ణ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.




వనమహోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాగంటి

## అభ్యర్థుల ఖర్చుల వివరాల పరిశీలన..

జూబ్లీహిల్స్,నవంబర్19: జూబ్లీహిల్స్ నుంచి అసెంబ్లీకి పోటీ చేస్తున్న అభ్యర్థులు ఈనెల 24, 28 తేదీలలో మరో రెండు పర్యాయాలు ఎన్నికల ఖర్చుల వివరాలను తనిఖీ చేయించుకో వాలని జూబ్లీహిల్స్ ఎన్నికల కమిషన్ వ్యయ పరిశీలకురాలు నీతూ అగర్వాల్ పేర్కొన్నారు. ఆదివారం బంజారాహిల్స్‌లో ఉన్న షేక్‌పేట్ తాసీల్దార్ కార్యాలయంలోని రిటర్నింగ్ ఆఫీస్‌లో మొదటి విడత అభ్యర్థుల ఖర్చుల వివరాలను రిటర్నింగ్ ఆఫీసర్ టి.రవితో కలిసి పరిశీలించారు. ఎన్నికల ప్రచారం, ఇతర ఖర్చులలోఎన్నికల కమిషన్ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా అభ్యర్థుల ఖర్చులు, వివరాలకు సంబంధించి పూర్తిస్థాయి నివేదికలు సమర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి సేవా ఎస్లావత్, నియోజకవర్గ ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.



రిటర్నింగ్ ఆఫీసర్ రవితో కలిసి అభ్యర్థుల ఖర్చుల వివరాలను పరిశీలిస్తున్న ఎన్నికల కమిషన్ వ్యయ పరిశీలకురాలు నీతూ అగర్వాల్



బీఆర్ఎస్‌లో చేరిన వివిధ పార్టీల కార్యకర్తలతో జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ అభ్యర్థి , ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్



వెంకటగిరికి చెందిన యువకులు బీఆర్ఎస్‌లో చేరగా, వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే మాగంటి

## యువత మద్దతు బీఆర్ఎస్‌కే ..

### బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి గోపీనాథ్..బీఆర్ఎస్‌లో చేరిన నేతలు

బంజారాహిల్స్,నవంబర్ 19: జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో యువత మద్దతు బీఆర్ఎస్ పార్టీకే ఉందని బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి గోపీనాథ్ అన్నారు. ఆదివారం

యూసుఫ్‌గూడ డివిజన్‌కు చెందిన పలువురు యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎల్ఎన్‌నగర్‌కు చెందిన కాంగ్రెస్, బీజేపీలకు చెందిన కార్యకర్తలు, వెంకటగిరికి చెందిన 50 మంది యువత బీఆర్ఎస్‌లో చేరారు. ఈ మేరకు వారికి గులాబీ కండువా లు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాగంటి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత హైదరాబాద్ నగరంలో అనేక అంతర్జాతీయ సంస్థలు వేలకోట్ల పెట్టుబడులు పెట్టాయని, ఆయా సంస్థల్లో లక్షలాదిమందికి ఉపాధి అవకాశాలు లభ్యమయ్యాయన్నారు. మంత్రి కేటీఆర్ నాయకత్వంపై యువత ఎంతో నమ్మకంతో ఉన్నదని, అందుకే ఇతర పార్టీలనుంచి బీఆర్ఎస్‌లోకి వస్తున్నారన్నారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో హకీమ్, శ్రీనివాస్, సుమంత్, మర్, అజర్, శంకర్, రవినాథ్, రిజ్వాన్, ఇమ్రాన్, వారి మిత్ర బృందం, ంకటేశ్‌గౌడ్, మురళీమోహన్‌గౌడ్, సత్యమ్మ, సుశీల, దయానంద్, రాజు, మల్లేశ్, శివసాయి, కార్పొరేటర్ రాజ్‌కుమార్ పటేల్, సంతోష్ ముదిరాజ్, బసవరాజు, సురేంద్ర యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో చేరినవారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే మాగంటి

# భారీ మెజార్టీతో మాగంటిని గెలిపించుకుందాం..



వీకర్‌సెక్షన్ దేవయ్య బస్తీలో ప్రచారం చేస్తున్న విజయకుమార్, తదితరులు



రాజ్‌నగర్ బస్తీలో ప్రచారంలో పాల్గొన్న విజయసింహ, తదితరులు

## గోపీనాథ్‌కు మద్దతుగా బస్తీల్లో ముమ్మర ప్రచారం

ఎర్రగడ్డ, నవంబర్ 19: జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి గోపీనాథ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించడమే ధ్యేయంగా గులాబీ శ్రేణులు ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. ఇందులో భాగంగా ఆదివారం బోరబండ, ఎర్రగడ్డ డివిజన్లలోని దాదాపు అన్ని బస్తీల్లో పార్టీ కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి స్థానికులను కలిసి మాగంటి హయాంలో జరిగిన అభివృద్ధి, సీఎం కేసీఆర్ నేతృత్వంలో జరిగిన సంక్షేమం, శాంతి భద్రతల గురించి వివరించారు. ప్రచారంలో కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో వీధులన్నీ గులాబీమయంగా దర్శన మిచ్చాయి. కాంగ్రెస్, బీజేపీలు చెబుతున్న మాయ మాటలను నమ్మితే 50 ఏండ్లు వెనక్కి వెళ్లిపోతామని.. పొరపాటున ఆ పార్టీలకు ఓటేస్తే అంతే సంగతులని విశదీకరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు తర్వాతనే బోరబండ, ఎర్రగడ్డ, రహ్మత్‌నగర్ బస్తీలు మెరుగై న మౌలిక సదుపాయాలకు నోచుకున్నాయని ఉదాహరణలతో సహా వివరించారు. వీకర్‌సెక్షన్ దేవయ్య బస్తీ, అంబేద్కర్‌నగర్ బస్తీల్లో సీనియర్ నేత విజయకుమార్, దేవమణి, యూసుఫ్, చంద్రకళ, సైదాబీ, లక్ష్మి, రజియా, బాబానాయక్, మురళి, దత్తు, లక్ష్మణ్, సత్యనారాయణ, మల్లేశ్, ఆరుద్ర, పద్మ తదితరులు పాల్గొన్నారు. ఇక అధిక సంఖ్యలో ఓటర్లున్న రాజ్‌నగర్‌బస్తీలో డివిజన్ కోఆర్డినేటర్ విజయసింహ, జైభీమ్ యాదగిరి, సుధాకర్,బాల్‌రాజ్ ప్రచారం నిర్వహించారు.

## ముమ్మరంగా ఓటరు స్లిప్‌ల పంపిణీ..

జూబ్లీహిల్స్,నవంబర్19: ఓటర్లకు పోలింగ్ బూత్‌ల సమాచారాన్ని అందించేందుకు పోలింగ్ స్లిప్‌ల పంపిణీ ముమ్మరం చేస్తున్నారు. జీహెచ్‌ఎంసీ యూసుఫ్‌గూడ సర్కిల్ అధికారుల ఆధ్వర్యంలో ఎన్నికల సిబ్బంది ఇంటింటికీ పోలింగ్ స్లిప్‌లను పంపిణీ చేస్తున్నారు. ఇప్పటికే ఇంటింటికీ ఓటరు అవగాహన స్లిప్‌లు అంటించిన అధికారులు తాజాగా పోలింగ్ స్లిప్‌ల పంపిణీ చేపడుతున్నారు. తమ పోలింగ్ బూత్ ఎక్కడ ఉందన్న సమాచారాన్ని తెలియజేసే ఈ స్లిప్‌లను ప్రతి ఓటరుకు అందజేస్తున్నారు.

*22 వరకు పూర్తి చేయాలి : ఆర్వో రవి*

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో పోలింగ్ స్లిప్‌ల పంపిణీని ఈనెల 22 వరకు పూర్తిచేయాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి టి.రవి అధికారులను ఆదేశించారు. ఆదివారం పోలింగ్ స్లిప్‌ల పంపిణీపై ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి సేవా ఎస్లావత్‌తో సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్క ఓటరుకు పోలింగ్ స్లిప్‌లు అందజేయాలని ఆదేశించారు.



### నడకతోనే మంచి ఆరోగ్యం

ఖైరతాబాద్, నవంబర్ 19 : ఆరోగ్యవంతమైన జీవితమే లక్ష్యంగా గరుడ వేగ సంస్థ ఆధ్వర్యంలో నెక్లెస్ రోడ్ స్టేషన్ వద్ద అవగాహన వాక్ నిర్వహించారు. ఈ వాక్‌ను ప్రముఖ సినీ దర్శకుడు వీఎన్ ఆదిత్య, సంస్థ వ్యవస్థాపకుడు రాము దుర్వాసుల, యాంకర్ మంజూషతో కలిసి ప్రారంభించారు. ఈ వాక్ జలవిహార్ మీదుగా కొనసాగింది. దర్శకుడు ఆదిత్య , తదితరులు పాల్గొన్నారు.